01ATP01F_01ATP01F.qxd 01-01-2024 PM 11:02 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 02 జనవరి 2024 పేజీలు : 04

# ఉరవకొండతోపాటు రాష్ట్రంలో టీడీపీ జండా రెపరెపలాడాలి..!

## -టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్


కార్యకర్తల నడుమ నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్,


ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను గజమాలతో సన్మానిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

**ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త**
నూతన సంవత్సరంలో ఉరవకొండ నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జండా రెపరెపలాడాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నానని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన 2024 నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావులకేశవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌లను కట్ చేసిన భారీ కేక్‌లను కట్‌చేసి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయగా పలువురు ఎమ్మెల్యేను శాలువాలుకప్పి గజమాలలతో ఘనంగా సత్కరించి నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 2024 తెలుగుదేశం పార్టీకు ఘన విజయాలను సాధించాలని, ఉరవకొండ నియోజకవర్గంలో 1994లో ఉన్నటువంటి పరిస్థితులు 2024లో పునరావృతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, మాదినేని రామాంజినేయులు, రేగటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, చాబాల ఎర్రిస్వామి, నర్రా కేశన్న, నెట్టం రాంబాబు, యేళ్ళ తిమ్మప్ప, వేల్పుల శ్రీనివాసులు, ప్రతాప్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గోనుగుంట్లకు శుభాకాంక్షల వెల్లువ

## - నూరన్న ఇంట అభిమానుల సందడి - కిక్కిరిసిన జనంతో గోనుగుంట్ల వర్గంలో పెరిగిన ఉత్సాహం



గోనుగుంట్లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అభిమానులు




**ధర్మవరం టౌన్; జనవరి 1 ప్రభాతవార్త**
మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణకు అభిమానుల నుండి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం అనంతపురంలోని ఆయన నివాసం అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఉదయం 8 నుండే జన సందడి ప్రారంభమై సాయంత్రం వరకూ కొనసాగింది. ప్రతిఒక్కరూ తమ అభిమాన నేతను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గజమాలలు, పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, పట్టు శాలువలు, భారీ కేక్‌లు, పండ్లతో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులను చిరునవ్వుతో పలకరిస్తూ శుభాకాంక్షలు అందుకుంటూ వారికి ప్రతి శుభాకాంక్షలు అందజేశారు. పలువురు తెచ్చిన భారీకేకులను కోసి వచ్చినవారికి తినిపించారు. మోయలేని భారీ గజమాలలతో వచ్చినవారు తమ అభిమాన నేతకు సమర్పించి శుభం కలగాలని కోరుకున్నారు. వివిధ దేవాలయాల్లో గోనుగుంట్ల పేరిట పూజలు జరిపించి తెచ్చిన దేవుని ప్రసాదాన్ని తమ నాయకునికి అందజేశారు. వేదపండితులు గోనుగుంట్లను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. పలువురు జ్ఞాపికలను అందజేశారు. అదుపుచేయలేనంత జన సమూహాన్ని చూసిన గోనుగుంట్ల అభిమానుల్లో ఉత్సాహం పెరిగి కేరింతలు కొట్టారు. కాబోయే ధర్మవరం ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణనే అంటూ పలువురు నినాదాలు చేశారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారందరికీ తిరుపతి లడ్డు ప్రసాదంగా అందజేశారు. వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు భారీగా చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గోనుగుంట్ల అభిమానులతో పాటు బిజెపి, టిడిపి నాయకులు, అధికారులు, పాత్రికేయులు, ధర్మవరం నియోజకవర్గ ప్రజలు, తటస్థులు, స్థానికులు పెద్దసంఖ్యలో ఉన్నారు.

**ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి : గోనుగుంట్ల**
భగవంతుని కరుణా కటాక్షాలతో నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. పంచభూతాల సహకారంతో వర్షాలు బాగా కురవాలని, తద్వారా రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. దేవుని కృపతో చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి చెంది వారిలో కొనుగోలు శక్తి పెరగాలని ఆయన కోరుకున్నారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వం మారడంతో ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని రంగాల ప్రజలకు శుభం జరగాలని ఆయన దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారికి గోనుగుంట్ల ధన్యవాదాలు తెలిపారు.

# అనంతపురంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

## -అభిమానులతో కిటకిటలాడిన నేతల ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు-అర్ధరాత్రి నుండి ఘనంగా ప్రారంభమైన న్యూ ఇయర్ వేడుకలు








**అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో**
జిల్లా కేంద్రమైన అనంతపురం నగరంలో సోమవారం నూతన సంవత్సరం వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ఇళ్లకు అభిమానులు, అధికారులు, ఉద్యోగులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొందరు నేతలు ప్రత్యేకంగా విందు భోజనాలు కూడా ఏర్పాటు చేయడం విశేషం. ఇదే సమయంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి కార్యాలయంలో ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని పలువురు పార్టీల నాయకుల ఇళ్ల వద్ద అభిమానుల సందడి నెలకొంది. తమ అభిమాన నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు తరలివచ్చారు. అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటి వద్ద అభిమానుల తాకిడితో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీగా మారింది. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి పూల బొకేలు పండ్లతో శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఇంటి వద్ద కూడా పెద్దఎత్తున ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. భారీ కేక్ కట్‌చేశారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఇంటి వద్ద వారి అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ నివాసం వుంటున్న విద్యుత్‌నగర్‌లోని ఆయన ఇంటి వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, వైకుంఠం ప్రభాకర్‌చౌదరిలు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. నగరంలోని జన్మభూమిరోడ్డులోని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఇంటి వద్ద కూడా అభిమానుల తాకిడి నెలకొంది. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, తదితర వైసిపి, కాంగ్రెస్, టిడిపి, బిజెపి నేతలు, పార్టీ కార్యాలయాల్లో న్యూ ఇయర్ సంబరాలు ఘనంగా జరిగాయి.





# అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

## - కేక్ కట్ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి దంపతులు


కేక్ కట్ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎ.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 1 ప్రభాతవార్త**
అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 2024 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి దంపతులు కేక్ కట్ చేశారు. అనంతరం డిఆర్ఓ గాయత్రీదేవి, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, పలువురు మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పెద్దఎత్తున ప్రజలు జిల్ల కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు, పండ్లు అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ ఏడాది ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువచేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం తమ వంతు కృషిచేయాలన్నారు. ఈ ఏడాది వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకం, వైఎస్ఆర్ ఆరోగ్య సురక్ష పథకం రెండవ దశ కార్యక్రమం నిర్వహణ, ఆడుదాం ఆంధ్ర తదితర పథకాలను సజావుగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణిసుష్మిత, సి.శ్రీనివాసులు రెడ్డి, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, డిపిఓ ప్రభాకర్‌రావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజరావు, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, ఎల్‌డిఎం సత్యరాజ్, డిఇఓ నాగరాజు, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరావు, డిఆర్‌డిఎ, హౌసింగ్ పిడి నరసింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెసి మధుసూదన్‌రావు, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, మెప్మా పిడి విజయలక్ష్మి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, కలెక్టరేట్ ఏఓ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండ్‌లు విశ్వనాథ్, బాలాజీ, పుణ్యవతి, డిఎస్ఓ శోభారాణి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మార్కెటింగ్ ఎడి చౌదరి, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఇ దేశేనాయక్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్‌రెడ్డి, డిఎల్‌డిఓ ఓబులమ్మ, స్పందన తహశీల్దార్ మారుతి, తహశీల్దార్ బాలకిషన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ అనంత వెంకటరామిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలు, పోలీసు అధికారులు తదితరులు









# కదిరి వైసిపిలో మార్పు ముసలం

## - సిద్ధారెడ్డికి మద్దతుగా భారీగా తరలివచ్చిన వైకాపా శ్రేణులు - పట్టణంలో భారీ ర్యాలీ పాల్గొన్న ఎమ్మెల్యే
## - పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి - కష్టపడిన సిద్ధారెడ్డికే టికెట్ కేటాయించాలి



పట్టణంలో భారీ ర్యాలి నిర్వహిస్తున్న వైకాపా శ్రేణులు పాల్గొన్న ఎమ్మెల్యే, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

**కదిరి, జనవరి 1, ప్రభాతవార్త :**
గత కొన్ని రోజులుగా అధికార పార్టీలో టికెట్‌ల లొల్లి తారాస్థాయికి చేరడంతో శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరినియోజకవర్గంలోసిటింగ్ ఎమ్మెల్యేను కాదని మార్చే అవకాశం ఉడడంతో వైకాపా శ్రేణుల్లో తీవ్ర స్థాయిలో ఆందోళనలు నెలకొంది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు మూకుమ్మడిగా రాజీనామాలుచేశారు. మరికొందరు ఆపార్టీనాయకులు పార్టీసభ్యత్వానికి రాజీనామా చేశారు. సోమవారం వైకాపా శ్రేణులు ప్రజా మద్దతు ర్యాలీ పట్టణంలో భారీగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిద్ధారెడ్డికి మద్దతుగా భారీగా తరలిరావడంతో కదిరి పట్టణం వైకాపా జెండాల మయంగా మారింది. ఆర్‌అండ్‌బి బంగ్లా నుండి మొదలైన ర్యాలీ కాలేజి సర్కిల్, టవర్ క్లాక్, మున్సిపల్ కార్యాలయం వరకూ నిర్వహించారు. వైకాపా శ్రేణులు తలపెట్టిన ర్యాలీలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పాల్గొని మున్సిపల్ కార్యాలయం వద్ద దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో దూసుకువెళోందని తెలిపారు. ఒ వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకువెళుతన్నారు. ఇచ్చిన హామీ మేరకు అవ్వాతాతల కళ్లలో ఆనందం చూడాలన్న సంకల్పంతో రూ3వేలకు పింఛన్‌లను పెంచారన్నారు. ఇదిఇలా ఉండగా వైకాపా పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే టికెట్‌సిద్ధారెడ్డికే మరోసారి కేటాయించాలని ఆయనకు మద్దతుగా పట్టణంలో ర్యాలి నిర్వహించినట్లు ఆ పార్టీ శ్రేణులు తెలుపుతున్నారు.

**అధిష్టానం నిర్ణయంపై వైకాపా శ్రేణుల్లో ఉత్కంఠ :** నేడు రేపో రెండో జాబితా అదిష్టానం ప్రకటించే అవకాశం ఉన్నందున ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠత నెలకొంది. సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డికే కేటాయిస్తారా ?, మార్పు ఉండే అవకాశం ఉంటుందా ?, కదిరి నియోజకవర్గాన్ని పెండింగ్‌లో ఉంచుతారా ? తదితర ప్రశ్నలు వైకాపా శ్రేణులతో పాటు పలు పార్టీల నాయకుల్లో ఉత్పన్నమవుతున్నది. ఏది ఎమైనప్పటికి పార్టీ అదిష్టానం నిర్ణయం పట్ల వేచిచూడక తప్పని సందిగ్ధ పరిస్థితి కదిరి నియోజకవర్గంలో నెలకొంది.

## ఏర్పాట్లను పరిశీలించిన వేణురెడ్డి

హిందూపురం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త



ఏర్పాట్లను పరిశీలిస్తున్న వేణురెడ్డి

ఈ నెల 3,4 తేదీల్లో జరిగే ఇస్తామా కార్యక్రమం పనులను హిందూపురం వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి సోమవారం పరిశీలించారు. ఇస్తామాకు లైట్లు, నీటి సమస్యతో పాటు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాట్లను చేయాలని పోలీసు సిబ్బంది, అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, వైసిపి పట్టణ కన్వీనర్ సిపిసి సాదిక్, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఉదయ్ దంపతులు

హిందూపురం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త



మంత్రి పెద్దిరెడ్డితో ఉదయ్, తదితరులు

వైసిపి రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్ రాష్ట్ర పంచాయతీరాజ్, విద్యుత్ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని లైఫ్‌వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్ దంపతులు సోమవారం తిరుపతి లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఉదయ్ ఆయన సతీమణి శ్రీవాణిలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గుత్తి, జనవరి 1 ప్రభాతవార్త



మున్సిపల్‌చైర్‌పర్సన్ కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ ఎస్‌లో ఆదివారం అర్ధరాత్రి నుండి నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కన్వీనర్ హుసేన్‌పీరా కేక్ కట్ చేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి విశాలాక్షి, కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలంటూ వారూ ఆకాంక్షించారు. పెన్షనర్ల కార్యాలయంలో మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి, వైకాపా జిల్లా నేత క్రషర్ మధు, తదితర కార్యాలయాలతో పాటు వైకాపా పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం వేడుకలు తెలుగువారిపండుగను తలపించాయి.

## కోలాటంతో అంగన్‌వాడీల నిరసన



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

లేపాక్షి, జనవరి 1 ప్రభాతవార్త

అంగన్‌వాడి కార్యకర్తలు, సహాయకులు నిర్వహిస్తున్న సమ్మె 21వరోజుకు చేరింది. ఇందులో భాగంగా సోమవారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ లేపాక్షిలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట అంగన్‌వాడికార్యకర్తలు, సహాయకులు కోలాటం ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి సంఘం నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చేస్తున్న సమ్మెను ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. తమ డిమాండ్ల సాధనకు ప్రాణాలను ఫణంగా పెట్టి నిరసన దీక్షల్లో కొనసాగిస్తామని అంగన్‌వాడి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కన్వీనర్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

లేపాక్షి, జనవరి 1 ప్రభాతవార్త



వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప స్వగృహంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ జయప్ప నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం జయప్ప మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నిర్వహించే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందన్నారు. నేటి నుండి నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తెలుగుదేశం పార్టీ విధి విధానాలను ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగలింగారెడ్డి, చాకలి రవి, చంద్రశేఖర్‌గౌడ్, శ్రీరామ్‌రెడ్డి, సురేష్, ఆవులరెడ్డి, సతీష్, బాబావలీ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. హాజరైన వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు.

## ఘనంగా వైకాపా మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు

లేపాక్షి, జనవరి 1 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న మండల కన్వీనర్ నారాయణస్వామి

లేపాక్షి మండల వైకాపా కన్వీనర్ నారాయణస్వామి జన్మదిన వేడుకలను స్థానిక వైకాపా నాయకులు సోమవారం చోళసముద్రం శ్రీచౌడేశ్వరిదేవి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి శ్రీచౌడేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకాపా నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు అంజన్‌రెడ్డి, లీలావతి, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, అశ్వర్థనారాయణ, చోళసముద్రం ఉపసర్పంచు చంద్ర, వైకాపా నాయకులు మానేపల్లి వేణుగోపాల్‌రెడ్డి, శంకరప్ప, లేపాక్షి చలపతి, నరస, సయ్యద్ నీసర్, అగ్రి బోర్డు చైర్మన్ ప్రభాకర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంలో ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు....







తెదేపా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కాలవకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు.., ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా నాయకులు..,ఏపిఐసిసి చైర్మెన్ మెట్టు గోవిందరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా నాయకులు.

**రాయదుర్గం, జనవరి 01 ప్రభాతవార్త:** పట్టణంలో సోమవారం నూతన ఆంగ్లసంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ వ్యాప్తంగా ప్రజలు నూతన వస్త్రాలు ధరించి కేక్‌లు కట్‌చేసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు నూతన సంవత్సరం కేక్ కట్‌చేసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల మధ్య సంబరాలు చేసుకున్నారు. ఆయనకు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రభుత్వ అధికారులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్‌కట్‌చేసి కార్యకర్తలకు, అభిమానులకు తినిపించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాపు అభిమానులు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపిసిసి చైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన అభిమానులు, నాయకులతో కలిసి కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన అభిమానులు, నాయకులు పూలమాలలతో ముచ్చెత్తారు.

# అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు









జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా ఎస్.పి ఎస్.వి.మాధవ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు







**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 01, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు 2024 నూతన సంవత్సర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవరెడ్డి, డిఆర్‌ఒ కొండయ్య, పెనుకొండసబ్ కలెక్టర్ భరత్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల జిల్లాఅధికారులు, పలువురుమండల స్థాయి అధికారులు సిబ్బంది,ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున ప్రజలు జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్చాలు, పండ్లు, బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఒ విజయ్‌కుమార్, ఆర్‌డిఓలు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం సురేష్ రెడ్డి, డిపిఒ విజయ్‌కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్‌ఓ ఎడి ఎన్.వేలాయుధం, బిసి కార్పోరేషన్ నిర్మల జ్యోతి, సాంఘిక సంక్షేమ శాఖ మోహన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌సి ఈ రషీద్ ఖాన్, ఎస్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి, డిఇఒ మీనాక్షి, ఐసిడిఎస్‌పిపిడి లలితకుమారి, ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, చేనేత జౌళి శాఖ రమేష్‌కుమార్, కోఆపరేట్ అధికారి నాయక్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యుం, జిల్లా వైద్యశాఖఅధికారి ఎస్.వి.కృష్ణా రెడ్డి, వ్యవసాయాధికారి సుబ్బారావు, జిల్లా రవాణశాఖ అధికారి కరుణాకర్, హౌసింగ్ ఓఎస్‌డి చంద్రమౌళి, పశుసంవర్ధక శాఖ జెడి శుభదాస్, జిల్లాక్రీడల అధికారి ఉదయభాస్కర్, లీడ్ బ్యాంకు మేనేజర్‌రమణకుమార్, డిఆర్‌డిఎపిడి నరసయ్య, డ్వామా పిడి విజయేంద్రప్రసాద్, పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ , డిఎస్‌పిలు, వివిధ మున్సిపాలిటీల కమీషనర్లు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, కలెక్టరేట్‌లోని అన్ని సెక్షన్‌ల సూపరింటెండెంట్‌లు, పట్టణ పుర ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటికాలుపై అంగన్‌వాడీల నిరసన

చిలమత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త



ఒంటికాలుపై నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల సమ్మె సోమవారం 21వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు నూతన సంవత్సరం కూడా తమకు తిప్పలు తప్పలేదని హక్కుల కోసం పోరాడాల్సి వస్తోందని అంగన్‌వాడీలు పేర్కొన్నారు. ఒంటికాలుపై నిలుచుని నమస్కారం పెడుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, అంగన్‌వాడి సంఘం నాయకులు శోభమ్మ, రామతులసి, బృందమ్మ, వనజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ రథోత్సవం

అగళి, జనవరి 1 ప్రభాతవార్త



రథాన్ని ఊరేగిస్తున్న అయ్యప్పస్వాములు

మండల కేంద్రమైన అగళిలో సోమవారం 41 రోజుల పాటు అయ్యప్ప మాలలు ధరించి నిష్టగా పూజలు నిర్వహించిన స్వాములు అయ్యప్పస్వామి మూలవిరాట్టును వివిధ రకాల పుష్పాలతో అలంకరించి రథంపై ఉంచి ఊరేగించారు. మాలలు ధరించిన స్వాములు భక్తి గీతాలు పాడుతూ నృత్యం చేయడం భక్తులను ఆకట్టుకుంది. మూడు రోజులుగా మాలలు ధరించిన స్వాములు మామిడి, అరటి ఆకులు కట్టారు. ప్రత్యేకంగా నంది ధ్వజాలను ఊరేగించారు. ప్రత్యేకంగా లింగదభీరయ్య నృత్యం ఆకట్టుకుంది. రథం వస్తున్న సమయంలో మహిళలు నీటితో వీధులను శుభ్రం చేశారు. రాత్రి 11 గంటల వరకు పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహా మంగళహారతి,, భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## బలిజ సంఘం పట్టణాధ్యక్షునిగా శ్రీకరం హరి

గుత్తి, జనవరి 1 ప్రభాతవార్త



బలిజ సంఘం నేతలను సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి మండల బలిజ సంఘం పట్టణాధ్యక్షులుగా హరిశోరూం అధినేత శ్రీకరం హరినాథ్ రాయల్‌ను నియమించినట్లు మండల అధ్యక్షులు బండి సత్యనారాయణ తెలిపారు. స్థానిక రాజీవ్ సర్కిల్‌లో సోమవారం శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. తదుపరి మండల, పట్టణ అధ్యక్షులను సీనియర్ జర్నలిస్టు అబ్దుల్‌సుబాన్, ఖాజా, గోపాల్, దండోరా సత్య, వరిగడ్డి మాబు, షెక్షావలి, రామకృష్ణ, తదిరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు పులికొండ, కప్పట్రాళ్ల సురేష్, శ్రీకరం నరేష్, గోవిందరాజులు, నాగయ్య, అరుణ్, పాల్గొన్నారు.

## ఎపిజెఎంసి వర్క్‌చార్టెడ్ యూనియన్ నూతన డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరణ



ఎపిజెఎంసి వర్క్‌చార్టెడ్ యూనియన్ నూతన డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరణ దృశ్యాలు.



గుంతకల్లు, జనవరి 01 ప్రభాతవార్త

ఎపిజెఎంసి వర్క్‌చార్టెడ్ యూనియన్‌కు చెందిన 2024 నూతన యేడాది డైరీలతో పాటు క్యాలెండర్లును సోమవారం అమరావతి (రాష్ట్ర రాజధాని)లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.కలందర్ పర్యవేక్షణలో ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ కె.ఎస్.జవహర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సదరు యూనియన్‌కు సంబందించిన సత్తెనపల్లి డివిజన్ బ్రాంచ్ నాయకులు బాబూరావు, వినోద్‌బాబు, సత్యనారాయణ, కిరణ్‌బాబు పాల్గొన్నారు.

## ఆత్మీయుల మధ్య ఘనంగా కొత్త సంవత్సరం వేడుకలు...

రాయదుర్గం, జనవరి 01 ప్రభాతవార్త:



శుభాకాంక్షలు తెలుపుతున్న మిత్రులు, వాల్మీకి సోదరులు...

ఆత్మీయుల మధ్య కొత్త సంవత్సరం వేడుకలను రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు నాయకుల బండి క్రిష్టప్ప రాజకీయ పార్టీలకు అతీతంగా ఘనంగా జరుపుకున్నారు. సోమవారం నూతన సంవత్సరంను పురష్కరించుకొని ఆయన స్వగృహంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు లక్ష్మీనారాయణ, హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు నాగరాజు, సభ్యులు నూతన సంవత్సర వేడుకలను జరిపారు. ఈ వేడుకల్లో ముందుగా ఆయా సంఘాల సభ్యులు, ఆత్మీయులు, మిత్రులు, ఆయాశాఖల ఉద్యోగులు, బంధువులు, కుటుంబ సభ్యులు సీఐ బోయ శేఖర్, పవన్‌కుమార్ తదితరులతో కలిసి కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఆత్మీయులు, మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనను సన్మానించి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు చెప్పారు. ఈ శుభాకాంక్షలు వేడుకల్లో వాల్మీకి సంక్షేమ సేవా సమితి వాల్మీకి యువత హరీష్ కుమార్, మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, నాయకుల హనుమంతరాయుడు, మిత్రులు, విశాంత్రి ఉద్యోగి గొల్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల శాపనార్థాలే జగనన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలు....

రాయదుర్గం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త:



నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు...

అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మె నేటికి 21వ రోజుకు చేరుకుంది. నిన్న నూతన సంవత్సరం కావడంతో జగనన్న తీపి కబురు చెబుతాడు అన్న ఆశలు నిరాశలుగా మారాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి తమ గోడు పట్టించుకోకుండా ఉండడం చాలా బాధాకరమని ఆయనకు మా ఉసురు ఎప్పటికైనా తగలుకుంటుందని, దీనికి తగిన ముల్యం చెల్లించుకుంటాడని వారు శాపనార్థాలు వేశారు. ఇప్పటికైనా మా సమస్యలు పట్టించుకొని మాకు న్యాయం చేయాలని, లేకపోతే సమ్మె ఆగదని మరింత ఉధృతంగా సమ్మె కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కంబదూరు,జనవరి 1,ప్రభాతవార్త:



నూతన సంవత్సర వేడుకల దృశ్యాలు

మండల కేంద్రంలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చిలో సోమవారం 2024 నూతన సంవత్సర వేడుకలను సెక్రటరీ దినకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జేమ్స్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు అందరికీ మంచి చేయాలని ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ సహయ కార్యదర్శి ప్రభుదాస్, ట్రెజరర్ జాన్ మనోహర్, పౌలు, కమిటీ సభ్యులు విజయ్ కుమార్, జాకోబ్, జకరయ్య,



సంఘస్తులు పాల్గొన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చర్చ్ పెద్దలు భోజనాలు ఏర్పాటు చేశారు.

## జన్మదినోత్సవం సందర్భంగా గోవిందరాజును సన్మానించిన చంద్రశేఖర్



గోవిందరాజును సన్మానించిన చంద్రశేఖర్

**మడకశిర జనవరి 01 ప్రభాతవార్త;** రోళ్ల మండలంలోని కొత్త తిరుపతి శ్రీదేవి గోదాదేవి సమేత శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు జన్మదినోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను జరిపించారు. బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ గోవిందరాజును శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. గోవిందరాజు జన్మదినోత్సవం పాటు నూతన సంవత్సరం కావడంతో ఆయన జన్మదినానికి మరింత ప్రాధాన్యత చేకూరింది. గోవిందరాజుకు పలువురు జన్మదినశుభాకాంక్షలతోపాటు నూతనసంవత్సరశుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రశాంతి నిలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పుట్టపర్తిరూరల్, జనవరి 01, ప్రభాతవార్త





లోగోను ఆవిష్కరిస్తున్న శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ప్రత్యేక అలంకరణలో శ్రీసత్యసాయి సమాధి



'నిధి టు సన్నిధి' నాటికలోని ఓ సన్నివేశం

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిప్రశాంతి నిలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ట్రస్ట్ వర్గాలు ఘనంగానిర్వహించారు. సోమవారం ఉదయం వేదపఠనంతో వేడుకలు ప్రారంభం కాగా, సత్యసాయి సంగీత కళాశాల విద్యార్థులు నిర్వహించి బ్రాస్ బాండ్ వాయిద్యాలు, ప్రేమానుబంధం సంగీత విభావరి, భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం సామూహిక సత్యసాయి అష్టోత్తర శతనామావళిని పఠించారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకల లోగోను సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ ఛైర్మన్ చక్రవర్తి, మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, మెడికల్ కౌన్సిల్ డైరెక్టర్ సుందర్, స్వామినాథన్‌లతో కలసి ప్రారంభించారు. సాయంత్రం సత్యసాయి యూనివర్శిటీ విద్యార్థుల అల్యూమిని కార్యక్రమంలో భాగంగా నిధి టు సన్నిధి పేరిట నిర్వహించిన నాటిక భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం సాయి విద్యార్థులు భజనలు నిర్వమించి మహామంగళహారతితో నూతన సంవత్సర వేడుకలు ముగిశాయి.

## వంటా వార్పుతో నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు

పుట్టపర్తిరూరల్, జనవరి 01, ప్రభాతవార్త



వంటావార్పు చేస్తూ నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 7వ రోజుకు చేరుకుంది. సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు కార్మిక నాయకులు వంటావార్పు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికుల సమ్మె 7వరోజుకు చేరుకుందని, ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి చలనం లేదన్నారు. దీంతో తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నామని, పట్టణంలో పారిశుద్ధ్యం పేరుకుపోవడంతో ఉన్సిపల్ కమీషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇతర కూలీలతో చెత్తనుఎత్తివేసే కార్యక్రమం కలెక్టర్‌కార్యాలయం సమీపంలో ఆర్చ్‌వద్ద చేపడుతుండగా, విషయం తెలిసివెంటనే కార్మికులతో వెళ్ళి అడ్డుకున్నామని, అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలే తప్ప తమ కడుపులు కొట్టడం భావ్యంకాదన్నారు. రాజకీయప్రతినిధులు, అధికారులు మా సమస్యలపై స్పందించి ప్రభుత్వందృష్టికి తీసుకెళ్ళాలని డిమాండ్‌చేశారు. సమాన పనికి సమాన వేతనం, 26000 ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ రోజు వంటావార్పుతో నిరసన తెలుపుతున్నామని, ప్రభుత్వం స్పందించకుంటే తమ కుటుంబ సభ్యులందరూ నిరసన తెలపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు నాగార్జున. నరసింహులు, రామయ్య, పెద్దన్న, గోవిందు, మారక్క, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

04ATP01_04ATP01.qxd 01-01-2024 PM 10:46 Page 1



## పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి..!
### - నూతన వస్త్రాల పంపిణీలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త

నగరాలు, పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి వేకువజాము నుండే పనులు చేసే పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన 2024 నూతన సంవత్సర ఆరంభ వేడుకల సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు, రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ నర్రా కేశన్న మేజర్ పంచాయతీ, ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే 120 మంది పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు పగలు, రాత్రనక మనం ఆరోగ్యంగా జీవించడానికి చెత్త చెదారాన్ని శుభ్రం చేస్తూ ఎంతో కష్టపడతారని వారిని ఇలా కొత్త వస్త్రాలను అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

## తెలుగు యువత ఆధ్వర్యంలో కందికుంట పుట్టిరోజు వేడుకలు

తనకల్లు, జనవరి 1, ప్రభాతవార్త:

కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జన్మదినం వేడుకలను తనకల్లు మండల తెలుగు యువత కావడి ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ టిడిపి నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు కావడి ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ ప్రజల ఆపధా ్బదవుడు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రతి ఒక్కరినీ ఆపదలో ఆదుకునే వ్యక్తి కందికుంట వెంకటప్రసాద్ మరెన్నో పుట్టిరోజు వేడుకలు జరుపుకోవాలని కార్యకర్తలు, నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శంకర్‌నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కుంచె నాగేంద్రప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జ్ పిజి మల్లికార్జున, మాజీ జెడ్పిటిసి రవీంద్రారెడ్డి, వివిధ గ్రామాలకు, చెందిన మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, మహిళలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలుగుయువత కావడి ప్రవీణ్‌కుమార్

## ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలి
### - తోపుదుర్తి బ్రదర్స్ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి

అనంతపురం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని తోపుదుర్తి బ్రదర్స్ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం తోపుదుర్తి బ్రదర్స్ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డిలకు తన నివాసంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైఎస్ ఎంపిపిలు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షి స్తున్నారన్నారు. ఏపి సిఎం వైఎస్ జగన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరంలో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకవచ్చి రాష్ట్రంలోని ప్రజలందరికి సువర్ణ పాలనను అందించి పరిపాలనలో కొత్త ధోరణికి శ్రీకారం చూడతామన్నారు. అలాగే సమాజంలో నివసించే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి చినప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్య మవుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని తీర్చుతామన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రజలందరికి ఆనందాల సంవత్సరం కావాలని కోరుతున్న రన్నారు. అనంతరం నాయకులు తోపుదుర్తి బ్రదర్స్‌ను నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు.



తోపుదుర్తి బ్రదర్స్‌ను గజమాలతో సన్మానిస్తున్న వైకాపా శ్రేణులు

## నెట్టికంటి ఆంజినేయస్వామిను దర్శించుకున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్
### - ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించిన ఆలయ అర్చకులు

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త

గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం క్షేత్రంలో కొలువైన ప్రసిద్ధ నెట్టికంటి ఆంజినేయస్వామిను సోమవారం ఉదయం ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ దర్శించు కున్నారు. రాత్రి క్షేత్రంలోనే బస చేసిన ఎమ్మెల్యే వేకువజామున ఆలయానికి వెళ్లగా అధికారులు, అర్చకులు ఆలయ సాంప్రదా యం ప్రకారం ఘన స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే నెట్టికంటి ఆం జినేయస్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపించగా అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి వేద ఆశీర్వాదాలు ఇచ్చారు. ప్రతి ఏడాది జనవరి 1వ తేదీన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నెట్టికంటి ఆంజినేయస్వామి వారిని దర్శించుకో వడం ఆనవాయితీగా వస్తోంది. ఆయన వెంట ఉరవకొండ నియో జకవర్గానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నెట్టికట్టి ఆంజినేయస్వామిను దర్శించకొంటున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ

## ఎమ్మెల్యే అనంతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని ఆయన నివాసంలో మర్యాపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చాం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో నూతన ఏడాదిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువచేస్తామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సహాయ సహకారలతో రుద్రంపేట పంచాయితీని ఎంతో అభివృద్ధి చేశామని 2024 సంవత్సరంలోను ఎమ్మెల్యే అండదండలతో పంచాయితీని మరింత ముందుకు తీసుకపోతామన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాం అందించి నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలపడం జరిగిందన్నారు. జిల్లా, రూరల్ మండలం, రుద్రంపేట గ్రామంలోని ప్రజలందరికిఈ నూతన సంవ త్సరం ఆనందాల సంవత్సరం కావాలని కోరుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నాగరాజు, సుధాకర్, అక్కులప్ప, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అనంతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.

## నాడు గోదాముల నిర్మాణానికి పెద్ద పీట - నేడు మౌళిక సదుపాయాలు ఉత్తమాట

రాయదుర్గం, జనవరి 01 ప్రభాతవార్త:

రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరచి గిట్టుబాటు ధరలు ఉన్నప్పుడు అమ్ముకోవడానికి వీలుగా తమ హయాంలో గోదాములను నిర్మించామని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా సోమవారం పట్టణంలో మార్కెట్‌యార్డు గోదాముపై తన 38వ సెల్ఫీ విడియోను విడుదల చేశారు. తెలుగుదేశం పాలనా కాలంలో రైతుల కోసం పట్టణంలో రూ.90 లక్షలు, డి.హీరేహాళ్ మండల కేంద్రంలో మరో రూ.90లక్షలతో గోదాములను నిర్మించామన్నారు. రైతులు వారి ఉత్పత్తులను భద్రపరుకోవడానికి ఇవి ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ గోడౌన్లలో పంట ఉత్పత్తులను దాచుకొని మంచి ధర పలికినప్పుడు వాటిని అమ్ముకో వడానికి నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో గోదాములను నిర్మించామని తెలిపారు. సదరు గోదాముల్లో నిలువచేసిన ఉత్పత్తులపై తక్షణ రుణ సదుపాయం గతంలో టిడిపి ప్రభుత్వం కల్పించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వీటిని నెలకొల్పామన్నారు. రైతులకు సొంతంగా ఉత్పత్తులను నిల్వ చేసుకునే సౌకర్యం ఉండదని, ప్రయివేటు గోడౌన్లలో అధిక ధరలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అందువల్ల వారు ప్రయివేటు వ్యాపారులకు ఉత్పత్తులను అమ్ముకుంటూ, సకాలంలో డబ్బులు అందక మోసాలకు గురవుతున్నారన్నారు. ప్రైవేటు గోదాముల్లో నిలువ చేసుకోవడం ఖర్చుతో కూడి న వ్యవహారంతో పాటు వ్యాపార స్తులు రైతులు పండించిన ఉత్పత్తులపై రుణాలు తీసుకుని, వారిని దారు ణంగా మోసం చేసిన సంఘటనలు కూడా జరిగాయ న్నారు. నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో రైతు సంక్షేమం విస్మరించడంతో పాటు వ్యవసాయం పట్ల అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరి స్తోందన్నారు. రైతులకు ఇతోధికంగా మేలు చేసిన ఏకైక ప్రభుత్వం తెలు గుదేశమేనని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.



గోదాము వద్ద సెల్ఫీ దిగుతున్న మాజీ మంత్రి కాలవ

## నాయకులకు శుభాకాంక్షల వెల్లువ

హిందూపురం, జనవరి 1 ప్రభాతవార్త

కొత్త సంవత్సరం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకుల నివా సాలు కిటకిటలాడాయి. స్థానిక మార్కెట్‌యార్డు కార్యాలయంలో చైర్‌పర్సన్ ఆర్‌కె ఫిర్దోస్‌ఖలీల్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో వైస్‌చైర్మన్ రాచపల్లి మహేంద్రరెడ్డి, నాయకులు ఆర్‌కె ఖలీల్, కార్యదర్శి కిషోర్, ఉమేష్, ఉద్యోగులు పాల్గొన్నారు. మున్సి పల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి నివాసంలో కౌన్సిలర్లు, నాయకులు, బాలఏసు విద్యాసంస్థల విద్యార్థులు తరలివచ్చి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీమనోహర్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, ఆర్టీసి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. నీలకంఠాపురం గ్రామానికి వెళ్లి సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డికి బాలాజీ శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి నివాసానికి చిలమత్తూరు మండల వైసిపి నాయకులు, ఆర్టీసి ఉద్యోగులు వెళ్లి సన్మానించి పుష్పగుచ్చాలు అందచేశారు.



కేక్ కట్ చేస్తున్న మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్



బలరామిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



రఘువీరాకు పుష్పగుచ్చం అందచేస్తున్న బాలాజీ

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పుట్టపర్తి, జనవరి 01, ప్రభాతవార్త

శ్రీసత్యసాయిజిల్లా పోలీస్ కార్యాలయం నందు సోమవారం 2024 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పి క్యాంపు కార్యాలయం నందు ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి నూతన సంవత్సర కేక్‌నుకట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తయేడాది మరింత సమిష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పి క్యాంపు కార్యాలయం, స్పెషల్ బ్రాంచ్, జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది, పోలీస్ అధికారులు, డిఎస్పిలు, సిఐలు, ఎస్ఐలు, సబ్ డివిజన్ వారీగా విచ్చేసి ఎస్పి ఎస్.వి.మాధవరెడ్డిని కలసి పుష్పగుచ్చాలు, పూలమాలలతో నూతన సంవత్సరశుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో అదనపు ఎస్పి ఎన్.విష్ణు, ఎఆర్‌డిఎస్పి జడ్‌విజయ్‌కుమార్, పెనుకొండ, కదిరి ఆర్‌డిఓలు, డిఎస్పిలు వాసుదే వన్, శ్రీలత, హుస్సేన్ పీరా, కన్జక్షన్, శ్రీనివాసులు, ఎఓ సుజాత, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, సిసి రాఘవేంద్ర, ఆర్‌ఐలు టైటాస్, రాజశేఖర్ రెడ్డి, నారాయణ, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, జిల్లా పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**డిఐజి, జిల్లా జడ్జిలకు ఎస్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు :** అనంతపురంరేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, జిల్లాజడ్జి శ్రీనివాసులకు జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి వారి వారి ఛాంబర్‌ల యందు కలుసుకొని 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



జిల్లాఎస్పికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది



డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నజిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి



జిల్లా జడ్జి శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

## ప్రముఖుల వద్ద నూతన సంవత్సర వేడుకల సందడి

పుట్టపర్తిటౌన్, జనవరి 01, ప్రభాతవార్త

ప్రముఖులకు నూతన సంవత్సర వేడుకల శుభకాంక్షలు తెలిపేం దుకు నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధికారులు సందడిచేశారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి శుభకాంక్షలు తెలపడానికి నియోజకవర్గ నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగాతరలి వచ్చారు. అలాగే వైసిపి కార్యాలయంలో శాసన సభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు ఆరుమండలాల నుండి ఆ పాఈర్ట నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తు తరలివచ్చారు. దీంతో ఆ రెండు కార్యాలయాల్లో సందడి వాతావరణం నెలకొంది. పుష్పగుచ్చాలు, పూలమాలలతో నాయకులు తడిసి ముద్దయ్యా రు. అలాగే శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్‌ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ నివాసంలో అభిమానులు, నాయకులు తరలి వచ్చి ఆయనకు శుభకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ అధికారులతో క్రిక్కిరిసింది. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు పుష్పగుచ్చాలు, పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల పుణ్యమా అని పూల వ్యాపారులకు భలే గిరాకీ ఏర్పడింది. ఇక ఆదివారం అర్ధరాత్రి వరకు యు వత సంబరాలు చేసుకుంటూ కేరింతలు కొట్టారు.



మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకులు



ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి శుభకాంక్షలు తెలుపుతున్న ఆర్‌డిఓ భాగ్యరేఖ



జిల్లా కలెక్టర్‌పి.అరుణ్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిఆర్ ఓ కొండయ్య, వివిధ శాఖల అధికారులు

## ఆర్.జె.రత్నాకర్‌కు గజమాలతో సత్కారం

పుట్టపర్తి, జనవరి 01, ప్రభాతవార్త

ఆంగ్లనూతన సంవత్సర వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్‌ట్రస్టీ ఆర్.జె.రత్నా కర్‌ను జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఆయన మిత్ర బృందంతో కలసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భగా ఆర్.జె.రత్నాకర్‌తో నూతన సంవత్సర కేక్ కట్ చేయించి పంచి పెట్టారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాటాల్డఉతూ, ఆర్.జె.రత్నాకర్ భగవాన్ సత్యసాయి బాబా చూపిన సేవే మార్గం, ప్రేమే లక్ష్యం నినాదంతో, అందరూ బాగుండాలి, అందులో మనముండాలనే భావంతో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ మన అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సీనియర్ నాయకులు సయ్యద్ బాషా, సాదిక్‌వలి, కేసాని ఆది నారాయణ, తెదేపా యువ నాయకులు పవణ్‌కళ్యాణ్, ఆరవ వార్డు ఇన్‌చార్జ్ బేకరీ నాయుడు, పీట్ల రమణ, రాజు, వెంకట్రాముడు, తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో ఆర్.జె.రత్నాకర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

## వైసిపి కార్యాలయంలో కోలాహలంగా వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఇన్‌చార్జ్ దీపిక వేణు



బాణసంచా పేల్చుతున్న దృశ్యం

హిందూపురం, జనవరి 1 ప్రభాతవార్త

వైసిపి ఇన్‌చార్జ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం కోలాహలంగా జరిగాయి. ఆ పార్టీ ఇన్‌చార్జ్ దీపికవేణు కేక్ కట్ చేశారు. హిందూపురం పట్టణం, రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండలాల కన్వీనర్లు సిపిసి సాదిక్, సి.రాము, నారాయణస్వామి, ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌కె ఫిర్దోస్ ఖలీల్, మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, శ్రీరామ్‌రెడ్డి, ఎంపిపి పురుషోత్తంరెడ్డి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, జనార్ద న్‌రెడ్డి, కౌన్సిలర్లు అసిపుల్లా, నాగేంద్రబాబు, నాగరాజు, రామచంద్ర, రోషన్ అలీ, నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్యాలయాలకు చెందిన ఉద్యోగులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పుష్ప గుచ్చాలు, మిఠాయిలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం కార్యాలయం వద్ద బాణసంచా పేల్చుతూ కార్యకర్తలు హోరెత్తించారు.

## సంపత్ ఆధ్వర్యంలో 400 కేజీల యాపిల్ మాలతో ఎమ్మెల్యే మాలగుండ్లకు ఘన సన్మానం

గోరంట్ల, జనవరి 1, ప్రభాతవార్త: ఎమ్మెల్యే మాలగుండ్ల జన్మదినం, నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం పెనుకోండలోని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకరనారాణ నివాసంలో వెంకటరమనపల్లి పంచాయతీకి చెందిన సంపత్ కుమార్ సర్పంచ్ అశ్వర్తరెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణకు జన్మ దిన, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అభిమానులను అశ్చర్యపరిచే విధంగా భారి ఎత్తున అభిమానుల మధ్య 400 కిలోల యాపిల్ మాలను క్రేన్ ద్వారా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమనపల్లి పంచాయతీకి చెందిన ఉమాశంకర్‌రెడ్డి, చౌరెడ్డి, శివారెడ్డి, శంకర్‌రెడ్డి, విష్ణు, కలీల్, మద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భారి యాపిల్ మాలతో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

## రఘువీరారెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన గోరంట్ల కాంగ్రెస్ నాయకులు

గోరంట్ల, జనవరి 1, ప్రభాతవార్త: సిడబ్ల్యూసి మెంబర్ మాజీ మంత్రి నీలకం ఠాపురం రఘువీరారెడ్డికి గోరంట్ల మండల కాంగ్రెస్ నాయ కులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం నీలకంఠాపురంలో రఘువీరారెడ్డి నివాసంలో కాంగ్రెస్ పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నరసింహులు, గోరంట్ల మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయనల ఆధ్వర్యంలో రఘువీరారెడ్డిని సన్మానించి కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సత్యసాయి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మె ల్యే సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాగిమెకలపల్లి నరసింహులు, కాకానాడ శీను తదితరులు పాల్గొన్నారు.



కేక్‌ను కట్ చేస్తున్న రఘువీరారెడ్డి

## అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తున్న "వార్త"
### - క్యాలెండ్ ఆవిష్కరణలో మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, జనవరి 1, ప్రభాతవార్త : సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సంచలనాత్మక కథనాలను పాఠకులకు అందిస్తూ వార్త దినపత్రిక రాజీలేని పోరాటం చేస్తోందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రశంశించారు. పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి పల్లె 2024 నూతన సంవత్సర వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లె రఘు నాథరెడ్డి మాట్లాడుతూ .... వార్త పత్రిక నిజాల్ని నిర్భయం గా రాస్తూ, అవినీతిని ఎలుగెత్తి చాటుతూ అక్రమార్కులపై ఉక్కు పాదం మోపుతోందన్నా రు. ప్రింట్ మీడియా రంగంలో అనునిత్యం కొత్తఒ రవడిని సృష్టిస్తూ పాఠకుల మన్ననలు పొందుతోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా వార్త కథనాలను సంబంధిత అధికారులకు, పాలకులు తెలుపుతూ నిత్యం ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక దినపత్రిక వార్త అన్నారు. వార్త దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని పల్లె ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సామకోటి :** టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆయన నివాసంలో వార్త 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామకోటి మాట్లాడుతూ వార్త పత్రిక అవినీతి అక్రమాలపై పోరాడుతూ, నిత్యం ప్రజల పక్షాన ఉంటూ సమస్యల పరిష్కారానికి ఎనలేని సేవలను అందిస్తోందన్నారు. అ క్రమార్కులపై ఉక్కుపాదం మోపుతూ రాజీలేని పోరాటం చేస్తూ సంచలన కథనాలను అందిస్తోందన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి పల్లె



క్యాలెండర్‌ను ఆవిష్కరణలో సామకోటి


### వ్యవసాయ మార్కెట్ కమిటి, హిందూపురం.

## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 32/UDC/2023    తేది : 01.01.2024

వ్యవసాయ మార్కెట్ కమిటీ, హిందూపురం మార్కెట్ యార్డు యందు జరుగుచున్న ఫలహార, భోజనశాల మరియు శీతల పానీయముల షాపు, బారామసాల షాపు సంవత్సరము పాటు అనగా (10.1.2024 నుండి 09.01.2025 వరకు) నిర్వహించుటకు షీల్డు టెండర్లు పిలువబడును. ధరావత్తు మొత్తమును SECRETARY, AGRICULTURAL MARKET COMMITTEE, HINDUPUR, వారి పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ తీసి మీ పేరును నమోదు చేసుకొనవలెను. మిగతా వివరముల కొరకు తేది 03.01.2024 నుండి 08.01.2024 వరకు కార్యాలయపు పనివేళల నందు ఉదయము 10.00 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు టెండరు షెడ్యులు కొరకు సంప్రదించగలరు. షీల్డు టెండర్ల ఓపెన్ తేది 09.01.2024 మధ్యాహ్నము 03.00 గం॥లకు నిర్వహించబడును.

| వ. నెం. | టెండరు పేరు | ధరావత్తు మొత్తం |
|---|---|---|
| 1. | మార్కెట్ యార్డు, హిందూపురం నందు క్యాంటీన్ నెం. I | రూ.70,000/- |
| 2. | మార్కెట్ యార్డు, హిందూపురం నందు క్యాంటీన్ నెం. II | రూ.70,000/- |
| 3. | మార్కెట్ యార్డు, హిందూపురం నందు శీతల పానీయముల షాపు | రూ.70,000/- |
| 4. | మార్కెట్ యార్డు, హిందూపురం నందు బారామసాల షాపు | రూ.30,000/- |

సదరు షీల్డు టెండర్లు ఆమోదించడానికి మరియు వాయిదా వేయుటకు శ్రీయుత ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప గారికి అధికారము కలదు.

సం/- శ్రీమతి ఫిర్దోస్ భాను
చైర్‌పర్సన్
వ్యవసాయ మార్కెట్ కమిటి
హిందూపురం

సం/- శ్రీ వి.యస్.కిషోర్‌కుమార్
ప్రత్యేకశ్రేణి కార్యదర్శి (పూ.అ.భా)
వ్యవసాయ మార్కెట్ కమిటి
హిందూపురం